క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

అశ్వారావుపేటరూరల్: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా వ్యవసాయ విద్యార్థులచేత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ, మానవ హారాన్ని నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థులంతా కలిసి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక, పశు వైద్యశాల, గ్రామంలోని అంతర్గత రోడ్లను శుభ్రం చేసి చెత్తచెదారాన్ని తొలగించారు. అలాగే రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించి, మట్టి నమూనాలను సేకరించారు. కళాశాల ప్రొఫెసర్లు రాంప్రసాద్, రెడ్డిప్రియ, ఆర్ రమేష్, జగదీష్, షేక్ అస్లాం, సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

అన్నపురెడ్డిపల్లి: ఉపాధికూలీలకు వడదెబ్బ పై మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని రాంనగర్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధిహామీ పని చేస్తున్న కూలీలను వైద్యాధికారిణి కలిసి వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బకు గురైన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణయ్య, ఎంపీహెచ్ఏఎం రాందాస్, జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దుమ్ముగూడెం: మండలంలోని రామారావుపేట గ్రామంలో వెన్నుముక వ్యాధితో బాధపడుతున్న పొడియం రాంబాబుకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ దుమ్ముగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో సేకరించిన రూ.27 వేల ఆర్థిక సహాయాన్ని ఏటీఏ మండల అధ్యక్షుడు వాసం ఆదినారాయణ అధ్యక్షతన ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయ బాబు, రాష్ట్ర కార్యదర్శి కొమరం నాగయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఏటీఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి పూనెం రమేష్,కుర్సం రవి, పొడియం సుబ్బారావు, సున్నం రమేష్, తోకల నరేష్, సోయం రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని మడోన్నా ప్రైవేట్ పాఠశాల నుంచి జవహర్‌లాల్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపికైన విద్యార్థులను తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్సై కేశవరావులు బుధవారం అభినందించారు. నవోదయకు ఎంపికైన జశ్వంత్, తేజశ్రీ, రిషిత్‌లను అభినందించి బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్‌యం రూపారాణి, ఉపాధ్యాయులు కామరాజు, మంగపతి, శశిరేఖ, హారిక, జయమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విరమించుకోవాలి..

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ప్రయోగాత్మకంగా పీకే ఓసీలో ప్రైవేట్ డ్రైవర్ల ప్రతిపాదిత నియామక యోచన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ అన్ని యూనియన్లకు ఈపీ ఆపరేటర్లు బుధవారం వినతిపత్రం అందజేశారు. మేకల ఈశ్వర్, నాజర్‌పాషా, శనిగరపు కుమారస్వామి, ఎం.శ్రీను, బి.రవికుమార్, హుస్సేన్, ప్రతాప్, జి.ప్రవీణ్, శ్రీధర్, అక్రం, సంపత్‌కుమార్ పలువురు ఆపరేటర్లు ఉన్నారు.

గ్రాడ్యుయేషన్ డే..

కరకగూడెం: పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారంలోని రాధిక కాన్సెప్ట్ స్కూల్ లో బుధవారం నర్సరీ నుండి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలు అందించి సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సజ్జాన్ వర్మ, చైర్మన్ జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్లు సీఎచ్.జయసింహా రెడ్డి, జి.సంపత్ రెడ్డి, జి.నీరోశ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి పంపించాలి

అశ్వారావుపేటరూరల్: చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాదెళ్ల సౌజన్య కోరారు. బుధవారం మండలంలోని మొద్దులమడ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ యాన్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి మహేష్, అంగన్‌వాడీ టీచర్ శ్యామల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రాజకీయాల్లో రాణించాలి

చంద్రుగొండ: ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలని, ఈ దిశగా పార్టీలు వైశ్యులకు రిజర్వేషన్లు కల్పించాలని సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు దార రమేష్ అన్నారు. మండలకేంద్రం చంద్రుగొండలో బుధవారం స్థానిక ఆర్యవైశ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల్లో తన అభ్యర్థిత్వానికి వైశ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు. పెండ్యాల విజయభాస్కర్, సంకా కృపాకర్, కుక్కడపు హరిబాబు, పసుమర్తి శేషగిరిరావు, దార రత్నాకర్‌రావు, మేడా రాకేష్, తాటిపల్లి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయింది..

- కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారు..
- మానుకోట బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత, పక్కన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రంలో నెరవేర్చలేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నాలుగు నెలల్లోనే ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్(మానుకోట) ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. బుధవారం మండలంలోని గుట్టమల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పాలన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుబంధు, దళితబంధు ఊసే లేదని, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి చెల్లించిన దాఖలాలు లేవని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ.. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహరావు, అశ్వాపురం జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యంబాబు, అడపా అప్పారావు, సొసైటి చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్ పానుగోటి భద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

అశ్వాపురం: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కందుల కృష్ణార్జున్‌రావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గుండె ఆపరేషన్ చేయించుకోగా.. అశ్వాపురంలోని కృష్ణార్జున్ నివాసంలో బుధవారం ఆయనను బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత పరామర్శించారు. అనంతరం మొండికుంట గ్రామంలో కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అక్క, నెల్లిపాక పీఏసీఎస్ డైరెక్టర్ సోమ వెంకటరెడ్డి దంపతుల కూతురు వివాహానికి హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చందూలాల్, పాపారావు, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, వీరారెడ్డి, డాక్టర్‌బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాల్లో సమస్యలు ఉండొద్దు..



కరకగూడెం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్ రెడ్డి

కరకగూడెం: పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు పోలింగ్ కంటే ముందే సమకూర్చుకోవాలని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం పినపాక మండలంలోని చేగర్శల, జానంపేట, కిష్టాపురం, ఏడూళ్ల బయ్యారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో విధిగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సహకరించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులతో పోలీసులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం పిట్టతోగు వలస ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు.అపరిచిత వ్యక్తులకు గ్రామంలో ఆశ్రయం కల్పించవద్దని, అటువంటి వ్యక్తులు ఎవరైన వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వలస ఆదివాసీలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్సై వెంకటప్పయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈద్ మిలాప్‌తో మత సామరస్యం



మాట్లాడుతున్న బీటీపీఎస్ సీఈ బిచ్చన్న

మణుగూరురూరల్: రంజాన్ పర్వదినం తర్వాత జరుపుకునే ఈద్ మిలాప్ మత సామరస్యానికి ప్రతీక అని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) సీఈ బి.బిచ్చన్న అన్నారు. బుధవారం బీటీపీఎస్ అడ్మినిస్ట్రేషన్ భవనంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీఈ బిచ్చన్న దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినాన్ని ముస్లీం సోదర, సోదరీమణులు కఠోర ఉపవాసాలతో జరుపుకుంటారన్నారు. కులమతాలకు అతీతంగా మానవులంతా ఒక్కటే, అందరి దేవుడు ఒక్కడే అన్నది ఈద్ మిలాప్ ఉద్దేశ్యమన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ముందుకు సాగితే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ రమేష్, డీవై సీసీఏ, ఇంజనీర్లు మోహతరమా అల్తాఫ్ ఉన్నీసా, జైబున్నీసా బేగం, అక్తర్ హుస్సేన్, సాధిక్ పాషా, ఆరీఫ్ అహ్మద్, సభా తస్నీమ్, కిమత్, సంసుద్దీన్, తాజుద్దీన్, సాజిద్, రాయ్ సాహెబ్, రియాజ్, రహీమ్, రెహ్మతుల్లా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

అశ్వారావుపేటరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామ నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని స్థానిక ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి కోరారు. బుధవారం మండలంలోని జమ్మిగూడెం, మద్దికొండ, నారంవారిగూడెం, అచ్యుతాపురం తోపాటు పలు గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరు గురించి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, నాయకులు సంకా ప్రసాద్, మందపాటి మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జేకేవీ రమణారావు, మిద్దిన కొండయ్య, పెన్నాడ శ్రీను, మిద్దిన రాముడు పాల్గొన్నారు.

వైద్యుడి మృతి



భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు నీలా నర్సింగ్ హోమ్ యజమాని డాక్టర్ శ్రీధర్‌వర్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. శ్రీధర్ వర్మ మృతికి పట్టణంలోని వైద్యులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. శ్రీధర్ వర్మకు భార్య, కూతురు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



అశ్వాపురం: తల్లిదండ్రులు ఎస్‌కె.రియాజ్- షమీమ్‌లతో రుబీనా



భద్రాచలంటౌన్: విద్యార్థినిని అభినందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు



అశ్వారావుపేటరూరల్: తల్లిదండ్రులతో ప్రతిభ కనబరిచిన అక్క స్వాతి, చెల్లి సంధ్య



శెట్టిపల్లి జస్మిత

అశ్వాపురం: ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది పాసై 44 మంది ఫెయిలయ్యారు. 41.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులకు 70 మంది విద్యార్థులు పాసై 65.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ సత్యప్రకాష్, అధ్యాపకులు అభినందించారు.

గుండాల: స్థానిక కళాశాలల్లో విద్యార్థులు గత ఏడాది కంటే ఈ విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణత శాతం పెరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఇంటర్‌లో 41 మందికి 32 మంది పాస్ కాగా 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 47 మందికి 38 మంది పాస్ కాగా 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా కళాశాలలో మొదటి ఇంటర్‌లో మందికి 10 మందికి 10 మందితో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 15 మందికి14 మంది ఉత్తీర్ణులైయ్యారు. వివేకవర్ధని ఒకేషనల్ జూనియర్ కళాశాల నుంచి మొదటి ఇంటర్‌లో శాతం 80 శాతం, ద్వితీయ ఇంటర్‌లో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల కళాశాల నుంచి మొదటి ఇంటర్‌లో 107 మందికి 98 మంది ఉత్తీర్ణులయ్యారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం ఫస్ట్‌ఇయర్‌లో 57శాతం, సెకండ్ ఇయర్‌లో 94శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్‌ఇయర్‌లో పరీక్షకు 29 మంది హాజరుకాగా 22 మంది విద్యార్థునులు ఉత్తీర్ణులయ్యారు. సీఈసీలో 18 మంది హాజరుకాగా 5గురు ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ) కోర్సులో 36 మంది హాజరుకాగా 35 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైయ్యారు. సీఈసీలో 11 మందికి 9మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైయ్యారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, గిరిజన బాలికల గురుకులం, సాంఘిక సాంక్షేమ బాలుర గురుకులాలలో ఫస్ట్ ఇయర్ ఫలితాలు తగ్గగా..సెకండ్‌ఇయర్‌లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎంపీసీ, బైపీసీలో మొత్తం 43 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది ఉత్తీర్ణత సాధించారు. 17 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. సెకండ్‌ఇయర్ ఎంపీసీ, బైపీసీలో మొత్తం 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 26 మంది పాసైయ్యారు. 7 గురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మొత్తంగా ఫస్ట్ ఇయర్‌లో 60 శాతం, సెకండ్ ఇయర్‌లో 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఫస్ట్‌ఇయర్‌లో మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 29 మంది పాసయ్యారు. 12 మంది ఫెయిల్ అయ్యారు. సెకండ్‌ఇయర్‌లో మొత్తం 54 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది ఉత్తీర్ణత సాధించారు.ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయ్యారు. గిరిజన బాలిక గురుకులంలో ఫస్ట్ ఇయర్ 71 శాతం ఉత్తీర్ణత రాగా.. సెకండ్ ఇయర్‌లో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో ఫస్ట్ ఇయర్‌లో 55 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. 31 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. సెకండ్ ఇయర్‌లో మొత్తంగా 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 40 మంది ఉత్తీర్ణత సాధించి, 18 మంది ఫెయిల్ అయ్యారు. మొత్తంగా ఫస్ట్ ఇయర్‌లో 43 శాతం, సెకండ్‌ఇయర్‌లో 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన బాలిక గురుకులం సెకండ్‌ఇయర్ లో 94శాతం ఉత్తీర్ణత, ఫస్ట్ ఇయర్‌లో 71శాతం ఉత్తీర్ణత పొంది మెరుగైన ఫలితాలు సాధించింది.



మణుగూరుటౌన్: విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిద్య కృష్ణవేణి కళాశాలల యాజమాన్యం

దుమ్ముగూడెం: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంటర్ మొదటి సంవత్సరంలో 86.7శాతం, ద్వితీయ సంవత్సరంలో 90.19 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా రాణించింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 158మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 137 మంది ఉత్తీర్ణులయ్యారు.అలాగే ఇంటర్ ద్వితీయంలో 153 మంది పరీక్షలు రాయగా 138 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 100శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరంలో 75 మంది పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయంలో 58 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణ సాధించారు.

బూర్గంపాడు: ఫలితాల్లో బూర్గంపాడు ప్రభుత్వం జూనియర్ కళాశాల వెనుకంజలో నిలిచింది. మొదటి సంవత్సరంలో 111 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా.. 31 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో127 మందికి 46 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా తెలిపారు. సారపాకలోని బ్రిలియంట్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల నిర్వాహకుడు బి.నాగేశ్వరరావు తెలిపారు.

దమ్మపేట: మండలంలోని అంకంపాలెం గ్రామంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 155 మంది పరీక్షకు హాజరు కాగా 133 మంది ఉత్తీర్ణులు అయ్యి, 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం 62 మంది పరీక్షకు హాజరుకాగా 50 మంది ఉత్తీర్ణులు అయ్యి, 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే కళాశాలలో అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ (ఏసీపీ) అను వొకేషనల్ కోర్సులో 24 మంది పరీక్షకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణులు అయ్యి, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 77 మంది హాజరు కాగా 61 మంది ఉత్తీర్ణులు అయ్యి, 79 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ములకలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం 143 మంది పరీక్షకు హాజరు కాగా 112 మంది ఉత్తీర్ణులు అయ్యి, 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీలో విద్యార్థులు మొత్తం 10 మంది హాజరు కాగా హారుగురు ఉత్తీర్ణులు అయ్యి, 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 23 మందికి గాను 22 మంది ఉత్తీర్ణులు అయ్యి, 91 శాతం ఉత్తీర్ణత సాధించారు.

భద్రాచలంటౌన్: ఇంటర్ ఫలితాల్లో భద్రాద్రి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. పట్టణంలోని కేఆర్‌కే జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఆయా కోర్సుల్లో సత్తా చాటారు. పట్టణంలోని మారుతీ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. తమ విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబులు అభినందించారు.

కరకగూడెం: ఇంటర్ ఫలితాల్లో మార్కుల పరంగా పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినప్పటికి ఉత్తీర్ణత శాతం మాత్రం తగ్గింది. ప్రథమ సంవత్సరంలో 88 మంది విద్యార్థులకు గానూ 52 మంది విద్యార్థులు పాసై 59 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 63మందికి 34మంది పాసై 54 శాతం ఉత్తీర్ణత సాధించారు.

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటుకుంది. కళాశాలలో 90 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల నుంచి 52 మంది, ద్వితీయ సంవత్సరంలో 55 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ప్రథమ సంవత్సరంలో 43 మంది, ద్వితీయ సంవత్సరంలో 53మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 90 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో వెనుకబడింది. కళాశాల నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 80 మంది, ద్వితీయ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ప్రథమ సంవత్సరంలో కేవలం 12 మంది, ద్వితీయ సంవత్సరంలో 25మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రథమ సంత్సరంలో కేవలం 15 శాతం, ద్వితీయ సంవత్సరంలో 42 శాతమే ఉత్తీర్ణత పొందారు.

చర్లరూరల్: ఇంటర్ ఫలితాల్లో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు తమ సత్తా చాటారు. వొకేషనల్ కోర్సు, ఇతర విభాగాల్లోని విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. కళాశాలల యాజమాన్యం వారిని అభినందించింది.

రాష్ట్రస్థాయి ర్యాంకులు..

అశ్వాపురం: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎస్‌కె.రుబీనా ఇంటర్ ఫలితాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. అశ్వాపురంలో సాధారణ జీరాక్స్ సెంటర్ నడుపుతున్న ఎస్‌కె.రియాజ్, షమీమ్ దంపతుల కుమార్తె రుబీనా.. కొత్తగూడెంలో నలందా కళాశాలలో చదువుతోంది. మరోవైపు, మండల కేంద్రానికి చెందిన గుర్రం రోహిత్‌కుమార్ బుధవారం వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బైపీసీలో 988, అశ్వాపురానికి చెందిన బొజ్జా తేజశ్రీ 986 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.

ములకలపల్లి: స్థానిక కస్తూర్బా బాలికల కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో బాణోతు కుసుమ కుమారి 978 మార్కులు సాధించి రాష్ట్ర నాలుగో ర్యాక్ సాధించింది. మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన శెట్టిపల్లి జస్మిత ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. తిమ్మంపేటకు చెందిన శెట్టిపల్లి మల్లికార్జునరావు కూతురు హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో చదువుతోంది. జస్మితను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, స్థానికులు అభినందించారు.

మణుగూరుటౌన్: శ్రీవిద్య కృష్ణవేణి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఎంపీసీ గ్రూప్ మొదటి సంవత్సరం ఆర్.త్రిశాంత్‌రెడ్డికి 470 మార్కులకు 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మూడోవ ర్యాంక్ సాధించాడు. బైపీసీ విభాగంలో దుర్గా భవానీ 440 మార్కులకు 434 సంపాదించి రాష్ట్ర స్థాయి ఐదో ర్యాంక్ సాధించింది. సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారు. 97 శాతం ఫలితాలు సాధించారు.

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేటలోని వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మండలంలోని జమ్మిగూడేనికి చెందిన విద్యార్థిని లక్కదాసు సంధ్యకు ఎంపీసీలో 467/470 మార్కులు రాగా స్టేట్ సెకండ్ ర్యాంకు, బైపీసీలో లొల్ల సుమశ్రీకు 437/440 మార్కులు రాగా స్టేట్ సెకండ్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. సంధ్య అక్క స్వాతి కూడా ఇదే కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 985/1000 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరించింది. అలాగే ఎంపీసీలో శీమకుర్తి అన్వితకు 466/470 మార్కులు రాగా.. స్టేట్ మూడవ ర్యాంకు దక్కింది. అదే విధంగా సత్తుపల్లి శ్రీవాణి జూనియర్ కళాశాలలో చదువుతున్న అశ్వారావుపేట మండలంలోని మామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన జయవరపు లక్ష్మీ ప్రియాంక బైపీసీ ప్రథమ ఫస్ట్ ఇయర్‌లో 436/440 మార్కులు రాగా స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించింది.

కరకగూడెం: పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారంలో ఉన్న శ్రీవిద్య టెక్నో జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జీ నిరోషారెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వై పావని 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు, అదే విభాగంలో ఎం హర్షిత 463 మార్కులతో రాష్ట్ర స్థాయి ఏడవ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.



భద్రాచలంటౌన్: ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మారుతి కళాశాల కరస్పాండెంట్ కాంతారావు

గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత

దమ్మపేట: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ (ఏసీపీ) అను వొకేషనల్ కోర్సులో 24 మంది పరీక్షకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణులు అయ్యి, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏసీపీ విభాగంలో సీహెచ్.చంటి 968 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు.

ములకలపల్లి: ములకలపల్లి గిరిజన గురుకుల బాలికల కళాశాలలలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు మొత్తం 63 మంది పరీక్షకు హాజరు కాగా 63 మంది ఉత్తీర్ణులు అయ్యి, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో బత్తుల లక్ష్మీప్రసన్న అను విద్యార్థిని 968 మార్కులు, బైపీసీలో కొత్తపల్లి మల్లిక 968 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.

గుండాల: స్థానిక గురుకుల కళాశాల నుంచి ద్వితీయ ఇంటర్‌లో 109 మందికి 109 మందితో 100శాతం ఉత్తీర్ణత సాధించారు.